# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.04/2026 తేది. 04-04-2026

డియర్ కామ్రేడ్స్.

3వ వేజ్ రివిజన్‌పై మనమనుకున్నంత అభివృద్ధి లేదు. బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డ్ అప్రూ చేసిన తరవాత డాట్‌కు వెళ్ళింది. ఇప్పుడు అఫ్‌డెబిలిటీ క్లాస్ మినహాయింపు జరగాలి. అది డాట్ మరియు కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయాలపై ఆధారపడివుంది. మినహాయింపు వస్తేనే వేజ్ రివిజన్‌పై స్పష్టత వస్తుంది. దానికై యూనియన్లు, అసోసియేషన్లు తరచుగా సమావేశాలు పెట్టుకొని దాన్ని సాధించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేసాయి. ఐక్యమత్యంలో కొంత ఇబ్బందివల్ల అది జాప్యం జరుగుచున్నది. ఏది ఏమైనా 2026 లో మనము వేజ్ రివిజన్/ పి.ఆర్.సి.ని సాధించుకోవాలి.

1) 2వ వి.ఆర్.ఎస్.పై చాలా వదంతులు వస్తున్నాయి. దానిలో వాస్తవం లేదు. ముఖ్యంగా మన దేశ ప్రధాని గారు తేది. 07-01-2026 న సమావేశం జరిపి బి.ఎస్.ఎన్.ఎల్.లోని స్టాఫ్‌ను తగ్గించాలని చెప్పింది వాస్తవము. ఇది మామూలుగా ప్రతి సంవత్సరం జరిగేదే. కానీ కొందరు దీనిని పనిగట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు, జాగ్రత్తపడాలి మనము. ఒక వైపు సి.ఎం.డి. గారు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చినచో 2వ వి.ఆర్.ఎస్. వచ్చే సూచనలు ఉన్నాయని అన్నారు. కానీ స్వతహాగా బి.ఎస్.ఎన్.ఎల్. 2వ వి.ఆర్.ఎస్.ను ఇచ్చే సూచనలు ఏమీ కనబడుట లేదు. దానిని గోరంతలు కొండంతలుగా చూపుట సరిగాదు.

3) ట్రాన్స్‌ఫర్ పాలసీ మరియు న్యూ ప్రమోషన్ పాలసీపై ఎలాంటి సమావేశాలు జరగలేదు. కావున అది ఏమి జరుగునో ఎవ్వరము చెప్పలేము.

4) బి.ఎస్.ఎన్.ఎల్.లో 10వ మెంబర్ షిప్ వెరిఫికేషన్ పై ఇంకా స్పష్టత లేదు. ఇది లేబర్ కమీషనర్ దగ్గర పెండింగులో వున్నది. ముఖ్యంగా తేది. 01-04-2026 నుండి నూతన లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతారని తెలియజేసింది. కావున పరిస్థితి ఎలా వుంటుంది, ఊహించలేము.

5) జనవరి నుండి ఇవ్వాల్సిన ఐ.డి.ఎ., ఈ నెలలో జీతంతో కలిపి ఇస్తామని మేనేజ్‌మెంట్ చెప్పింది. మరియు తేది. 01-04-2026 నుండి 1.7% ఐ.డి.ఎ. ఎల్జిబులిటీ వచ్చింది. దీనిపై చాలా పుకార్లు వస్తున్నాయి. ఒకటి మాత్రం వాస్తవం ఐ.డి.ఎ. ఫ్రీజ్ కాలేదు. మరియు భవిష్యత్తులో ఇది రాదు అని చెప్పడం తప్పు. ఈ సారి డి.పి.ఇ. ఇచ్చిన ఆర్డర్‌లో ఫైనాన్స్ వాళ్ళు ప్యారా -5లో వ్రాసిన దాని వల్ల సమస్య వచ్చింది. దాని వల్ల ఐ.డి.ఎ. పబ్లిక్ సెక్టార్‌లలో పే మెంట్ జరుగుటలో జాప్యం జరిగింది. దీనిపై కేంద్ర యూనియన్ సంబంధిత అధికారులతో చర్చించింది. దీనిలో ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

6) తేది. 13-03-2026న బీహార్ సర్కిల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఆ తదుపరి 14, 15 తేదీలలో కేంద్ర కార్యవర్గ సమావేశము పాట్నా పట్టణములో కా॥ సి.కె. మతివానన్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినవి. ఎన్.ఎఫ్.టి.ఇ. చరిత్రలో పాట్నా కామెడ్లు చేసిన సదుపాయాలు అందర్నీ అబ్బురపరిచాయి. ఇది గత 25

ఏండ్లలో ఎప్పుడు ఎక్కడ జరగలేదు. బీహార్ కామ్రేడ్లు రాత్రింబగళ్ళు కష్టపడి సమావేశములు సజావుగా జరగడానికి సహకరించారు. వారు సమావేశాలకు వచ్చిన అతిథులు మరియు కామ్రేడ్లనందరినీ శాలువ, బ్యాగ్, మరియు మెమోంటోలతో సత్కరించారు. ఇది ఎప్పుడు జరగలేదు. మన రాష్ట్రం నుండి 14 మంది ప్రతినిధులు సమావేశాలకు హాజరైనారు. ముఖ్యంగా బీహార్ కామ్రేడ్లకు తెలంగాణ సర్కిల్ యూనియన్ తరఫున పేరు పేరున ధన్యవాదాలు మరియు విప్లవాభివందనాలు తెలియజేస్తున్నాము.

ఈ సమావేశాలలో ముఖ్య సమస్యలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది. దానిలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్ సాధించుట, 2వ వి.ఆర్.ఎస్. వచ్చినచో వ్యతిరేకించాలని, నిర్ణీత సమయంలో పరీక్షలు జరిపి ప్రమోషన్లు ఇవ్వాలని తీర్మానించడమైనది. గ్రూప్ "డి" ఉద్యోగులకు కూడా ఎగ్జిక్యూటీవ్ వారి వలె టెలిఫోన్ కొనడానికి రూ. 5,000/-లు మేనేజ్‌మెంట్ ఇవ్వాలని తీర్మానించారు. అదే విధంగా ఫెస్టివల్ అడ్వాన్స్ కూడా రూ. 10,000/-ల వరకు ఇవ్వాలని తీర్మానించడమైనది. మరియు మన కానిస్ట్యూషన్ ప్రకారముగా జిల్లా కాన్ఫరెన్స్, సర్కిల్ కాన్ఫరెన్సులు నిర్ణీత సమయంలో జరపాలని తీర్మానించారు. అదే విధంగా ఏదైనా కారణంతో సర్కిల్ కార్యదర్శి సమావేశాలకు హాజరు కానిచో సహాయ కార్యదర్శుల్లో ఒకరిని సమావేశాలకు పంపించాలని కూడా నిర్ణయించారు.

7) తేది. 02-04-2026న కామారెడ్డి పట్టణములో బ్రాంచ్ కాన్ఫరెన్స్‌తో సహా జిల్లా కార్యవర్గ సమావేశములు కా॥ మస్తాన్ వలి గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శితో సహా రిటైర్డ్ అసోసియేషన్ నాయకులు కూడా హాజరైనారు. నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డికి ఒక ప్రత్యేకత ఉంది. ఎన్.ఎఫ్.టి.ఇ. మీద అభిమానముతో కామ్రేడ్లు శక్తి వంచన లేకుండా పనిచేయుచున్నారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేయుచున్నది. సర్కిల్ కార్యదర్శి గారు మాట్లాడుతూ ప్రస్తుతమున్న సమస్యలపై అన్ని వివరాలు తెలియజేశారు. చివరిగా బ్రాంచ్ ఎన్నికలు జరగగా కా॥ భూమయ్య, బ్రాంచ్ అధ్యక్షులుగా, కా॥ ఎం. నాగరాజు, టి.టి., బ్రాంచ్ కార్యదర్శిగా, కా॥ శ్రీమతి గోదావరి ఎ.టి.టి. కోశాధికారిగా ఎన్నికైనారు. కా॥ వలీ గారి వందన సమర్పణతో సమావేశములు ముగిసినవి.

8) ముందుగా తెలిపిన ప్రకారముగా మన రాష్ట్ర కార్యవర్గ సమావేశము మే నెలలో నిర్వహించబడును. సమావేశ తేదీలు సర్కిల్ అధ్యక్షులతో మాట్లాడి తెలియజేయగలము. ఈ మధ్యలో దురదృష్ట వశాత్తు మన సర్కిల్ అధ్యక్షురాలు గారి మాతృమూర్తి శ్రీమతి మణెమ్మ గారు స్వర్గస్తులైనారు. కావున సమావేశం తేదీలు తరువాత తెలియజేయగలము.

9) మీ అందరికీ విజ్ఞప్తి. 2వ వి.ఆర్.ఎస్.పై మరియు వేజ్ రివిజన్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారితో జాగ్రత్తగా వుండాలని మనవి.

భవదీయుడు,

**విప్లవాభివందనములతో...**

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**